నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం
13 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం



# బౌద్ధ స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## నేలకొండపల్లిలో బౌద్ధ స్తూపాన్ని సందర్శించిన మంత్రులు

**పాలేరు ఆగస్టు 12(నినాదం న్యూస్)**

నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధస్థూపాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పర్యాటక స్థలాలను ప్రపంచ పటంలో ఉంచాలని,బౌద్ధ క్షేత్రాన్ని ప్రాచుర్యంలోకి తీసుకొచ్చి భుద్దిస్తులను ఇక్కడికి తీసుకొని వచ్చి,వారి సూచనలు తీసుకుని ఈ భౌద్ధ క్షేత్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో ఆలోచన చేయాలని అన్నారు.టూరిజంకు నిధులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, బౌద్ధ స్తూపాన్ని ఆర్కిలజీకల్ సైట్‌గా చేయాలని, ఇక్కడికి వచ్చే పర్యాటకులకు వసతులు, ప్రొటెక్షన్, ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. టూరిజం, ఆర్కియాలజీ ఇద్దరు సమ న్వయంతో కలిసి పని చేయాలని అన్నారు. అలాగే టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లా డుతూ రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున పర్యాటక కార్యక్రమాలు చేస్తున్నామని, బుద్ధిజం బోధనలు అనుసరించడానికి బౌద్ధ స్తూపం ఉపయోగ పడుతుందని అన్నారు. ఇతర దేశాలలో ప్రతి వారంలో రెండు రోజులు టూర్ వెళ్తారని, విరామం ప్రతి వ్యక్తికి అవసరమని, ప్రతి ఒక్కరూ టూరిజం పేరుతో ఎక్కడో ఒకచోట పర్యటిం చాలని, దానితో ఆలోచన విధానం మారుతుందని అన్నారు. ప్రతినెలా ఒక జిల్లా వెళ్లి టూరిజం పరిశీలన చేస్తున్నామని, హైదరాబాద్ వాళ్ళు కూడా బౌద్ధ స్తూపం వద్దకురాలేదనీ, మహిళలని, రైతు సంఘాలు, యువజన సంఘం, ఐటీ సెక్టార్లను ఇక్కడికి వచ్చే విధంగా చూడాలని, టూరిజంని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. అలాగే రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ బౌద్ధ స్తూపం 1వ శతాబ్దం నాటిది అని, దక్షిణ భారతదేశంలో అతి పెద్ద బౌద్ధ స్తూపం,8 ఎకరాలు విస్తీర్ణంలో ఉందని అన్నారు. ఇక్కడ బుద్దిస్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి సంబంధించిన సమగ్ర రిపోర్ట్ తయారు చేయాలని,అండర్ గ్రౌండ్లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయని, ఇండియాలో బెస్ట్ ప్లేస్ ల్లో ఒకటిగా ఉంచాలని, అభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. నేలకొండపల్లి భక్తరామదాసు జన్మించిన స్థలం,మ్యూజియం గా భక్తరామదాసు మందిరం అభివృద్ధి చేయాలని,టూరిస్ట్ లను ఆకర్షించేం దుకు అన్నిరకాల ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు.పాలేరు నియోజకవర్గంలో రిజర్వాయర్ ని,కాంగ్రెస్ ప్రభుత్వం లోనే టూరిస్ట్ ప్లేస్ గా చేశారని,పాలేరు రిజర్వాయిర్, భక్తరామదాసు, బౌద్ధ స్తూపం.మూడు అభివృద్ధి చేస్తే టూరిజం అభివృద్ధి చెందుతుందనీ,జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలాగా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

# విష జ్వరాల్లో.. పల్లెలు..



- పట్నం బాట పడుతున్న జ్వర పీడితులు
- మండల పరిధిలో పారిశుద్ధ్య పట్టింపు చర్యలేవి
- గ్రామాల్లో కనీస వైద్య సాయం కరువు
- మురికి కాలువల కంపులో దోమల స్వైర విహారం

**మునగాల,ఆగస్టు 12 (నినాదం న్యూస్):**

వైరల్ జ్వరాలతో మునగాల మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వణుకుతున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రతి గ్రామంలో జ్వర పీడితులు ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో కోదాడ, ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. ఓ పక్క వర్షాకాలం, మరోపక్క గ్రామాల్లో పారిశుధ్యం లోపించడంతో జ్వర బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. -మిగతా 2లో



## జిల్లా బాలికల ఫుట్ బాల్ జట్టు ఎంపిక

**బెల్లంపల్లి ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి అంతర్ జిల్లా బాలికల ఫుట్ బాల్ జట్టు ఎంపిక పోటీలు సోమవారం జరిగాయి.ఈ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నలువైపుల ప్రాంతాల నుండి క్రీడాకారులు హాజరయ్యారని పోటీల నిర్వాహకులు తెలిపారు. ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు నిజామాబాద్ జిల్లాలో ఈనెల 16 నుండి 18 వరకు జరిగే అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథరెడ్డి తెలిపారు.క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు సింగరేణి యాజమాన్యం ప్రోత్సాహం మరువలేనిదని, క్రీడాకారులకు వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఎస్ఐ రాజశేఖర్ మందమర్రి టౌన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల రెడ్డి,ప్రభాకర్, మందమర్రి ఫుట్ బాల్ క్లబ్ సీనియర్ ప్లేయర్ ఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రోళ్ళ శ్రీకాంత్,పోటీల నిర్వాహకులు గాలిపెల్లి సురేందర్, కరుణాకర్,కోచ్ లు రవి,అనిత పిఈటి జ్యోతి,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి ఆగస్టు 12( నినాదం న్యూస్)**

ప్రతి సోమవారం కార్యక్రమానికి వచ్చి సమస్యలకు పరిష్కారాలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ప్రజలకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి చెప్పుకోవాలనీ సూచించారు. వివిధ ప్రజలు పెట్టుకున్న అర్జీలను వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు-10 , ధరణి భూ సమస్యలు-63, పింఛన్లు కొరకు-35, రుణమాఫీ-16, ఉపాధి కోసం 05 ఇతర సమస్యలు-83 ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తుల సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి

- ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి
- వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది
- ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి
- వచ్చే సోమవారం నాటికి ఇది అమలుకావాలి
- గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి
- వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి



## నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి



**పాలేరు ఆగష్టు 12(నినాదం న్యూస్)**

నిద్రలేచింది మొదలు... పనిలో నిమ్నగమవ్వాలి.. ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి... అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు... స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు... పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి... మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది. ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు... వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు... శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం సత్య నారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్‌గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.

**ప్రజలను వేధిస్తే.... టార్గెట్ చేస్తా**

ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని... కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పని చేయాల ని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ.... రైతు రుణమాఫీ ఎంతమందికి అందింది... ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొందించాలన్నారు. అందనివారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాలన్నారు. పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టిసారించాలని సూచించారు. రైతు వేదికల వద్ద రైతు సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీపీవో, డీఎల్ పీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల పెంపకంపై అవగాహన సదస్సు

**చొప్పదండి ఆగస్టు 12(నినాదం న్యూస్)**

నవభారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చొప్పదండి రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పాడి పశువుల పెంపకంపై సోమవారము అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంకు పశువైద్యాధికారి డాక్టర్ శశికాంత్ రెడ్డి, డాక్టర్. రామకృష్ణ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ పాడిపశువుల పెంపకం గురించి గ్రామాల నుండి వచ్చిన మహిళలు లకు,వ్యవసాయ రైతులకు పెంపకం గురించి అవగాహన కల్పించడం జరిగింది, ఈ సందర్భంగా ఎపిఎం నర్మద మాట్లాడుతూ మహిళా సంఘాలలోని సభ్యులకు బ్యాంక్ ద్వారా , స్త్రీనిధి సంస్థ ద్వారా పాడి పశువులకు పెంపకానికి లోన్ ఇవ్వడం జరుగుతుందనీ, ఇప్పటి వరకు 150మంది లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అందరూ మహిళలలు రైతులు సద్వినియోగం చేసుకోగలరని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ సాయిచరణ్ , సీసీలు,వి.ఓ.ఏ పాల్గొనడం జరిగింది.



# విష జ్వరాల్లో పల్లెలు

(మొదటిపేజీ తరువాయి..)



ఏది విషజ్వరమో, ఏది సాధారణ జ్వరమో కూడా అర్థం కాక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మునగాల మండల పరిధిలోని గ్రామాల్లో జ్వరాల కేసులు అధికంగానే నమోదు అవుతున్నట్లు తెలుస్తుంది. కోదాడ ప్రాంత ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు ఎక్కువ శాతం టైఫాయిడ్, డెంగ్యూ, వైరల్ ఫీవర్లు నమోదవుతున్నట్టు తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరగటం లేదు. గ్రామాలలో మురుగు కల్వలు కూడా శుభ్రం చేసే పరిస్థితి లేకుండా పోయింది. దోమల వ్యాప్తి రోజురోజుకు అధికమవుతోంది. తాడువాయి లో గత కొన్ని రోజుల ముందు విష జ్వరాలు భయభ్రాంతులకు గురి చేసిన సంగతి తెలిసిందే... పట్టి చాలామంది జ్వరాలతో బాధపడుతున్నారు ప్రస్తుతం చాలామంది గ్రామాలలో జ్వరాలతో మంచాన పడుతున్నారు. గత వారం రోజులుగా ఖమ్మం, కోదాడ పరిసర ప్రాంత హాస్పిటల్ లో జ్వరాలతో చాలామంది చేరుతున్నట్లు సమాచారం. రక్తపరీక్షలు చేయించుకున్న ప్రతి పదిమందిలో 8 మందికి వైరల్ ఫీవర్ లక్షణాలు కనిపిస్తున్నాయి.

జ్వరాలు తగ్గేంతవరకు నిరంతర వైద్య సాయం అందుబాటులో ఉండాలంటున్నా గ్రామాల్లోని ప్రజలు ప్రస్తుత పరిస్థితుల ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు లోపించడం వల్ల, దోమల ఉధృతి ఎక్కువ కారణంగా ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రభుత్వ వైద్య సాయం అందక ప్రైవేటు ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తున్నారని గ్రామాల్లో పరిస్థితులను పై అధికారులకు విన్నవించినా... ఆకస్మిక తనిఖీల పేరిట గ్రామాల్లో పర్యటించి అక్కడక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఊర్లో అక్కడక్కడ కాలువలు శుభ్రం చేస్తూ.... వెళ్ళిపోతున్నారని ప్రజలు వాపోతున్నారు... వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదవుతున్న గ్రామాల్లో కానీ మండల కేంద్రంలో కానీ వైరల్ జ్వర పీడుతుల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరంతరం రోగులకు వైద్య సహాయం అందించాలని అలాగే వైరల్ ఫీవర్లు పూర్తిగా తగ్గి సాధారణ పరిస్థితితులు వచ్చేంతవరకు నిరంతర అధికారుల పర్యవేక్షణతో పాటు ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చూస్తూ.... ఎప్పటికప్పుడు వైద్య సమాచారాన్ని సేకరిస్తూ తథనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ... పని చేస్తే బాగుంటుందని పలు గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇదే అదనుగా భావించి గ్రామాలలోని కొందరు ఆర్ఎంపీలు ఒకటి రెండు రోజులు తమకు తెలిసిన వైద్యం చేస్తూ ఆ తర్వాత కమిషన్లకు కకృతి పడి సమీప కోదాడ, ఖమ్మం తదితర ప్రైవేట్ ప్రైవేట్ హాస్పిటల్ లకు రోగులను సిఫార్సు చేస్తూ రోగుల జేబులను గుల్ల చేస్తున్నారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు కొనసాగితే... పరిస్థితి పూర్తిగా చేజారే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. ప్రాథమికంగా ఉన్నప్పుడు గమనిస్తే పరిస్థితులను అదుపులోకి తీసుకురావడం సులభం.

**పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం**

విషజ్వరాల నిర్మూలనకు పరిసరాల పరిశుభ్రతే ప్రధాన కారణమని వైద్యాధికారులు స్పష్టం చేస్తున్నారు. మురుగు కాల్వలు శుభ్రం చేయడం, నీరు నిలవకుండా జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. వారంలో ఒకరోజు డ్రై-డే పాటించి పరిసరాలు శుభ్రం చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రతీ ఇంట్లోనూ దోమ తెరలు వాడాలని సూచిస్తున్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలిస్తే దోమలు వ్యాపిస్తుంటాయి. అందుకే సంపుల్లో నీటిని తరచూ మార్చాలని పగిలిన కుండలు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, తొట్లు, పూల కుండీలు, ప్లాస్టిక్ డబ్బాలు వంటికి పరిసరాల నుంచి తొలగించాలని పేర్కొంటున్నారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అంటే గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శులను, పారిశుధ్య కార్మికులను, ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం లను, ఆశా వర్కర్లను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ.... వైద్య సహాయ చర్యలు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి ఆగస్టు 12( నినాదం న్యూస్ )**



స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక ఎన్నికల సన్నద్ధం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం స్థానిక ఎన్నికల కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సన్నద్ధం కావాలన్నారు. నూతన వార్డుల ఏర్పాటు, వార్డుల విభజన, జనాభా, లింగ నిష్పత్తి ప్రాతిపదికన రికార్డు చేయాలన్నారు. రిజర్వేషన్ల అంశం ప్రభుత్వ పరిధిలో ఉన్నందున, తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు గ్రామా ,మండల స్థాయిలో సమాచారాన్ని క్రోడీకరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, ఆపరేటర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ ఫేస్ త్రీ లో సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ త్రీ లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి దంపతులకు కాలనీవాసులు వివరించారు. అనంతరం తమ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మేయర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ పేస్ 3 లో నెలకొన్న సమస్యలు త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన పరిష్కరిస్తానని మేయర్ వారికి హామీ ఇచ్చారు.



# చేవెళ్ళలో హర్ ఘర్ తిరంగా యాత్ర

**- హాజరైన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ళ,ఆగస్టు 12 (నినాదం న్యూస్):**

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపై సగర్వంగా జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. 2024 స్వతంత్ర దినోత్సవానికి ముందు దేశభక్తి ఐక్యతయొక్క గణనీయమైన హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రదర్శన చేవెళ్ల భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం చేవెళ్ల పట్టణంలో జాతీయ స్వతంత్ర స్ఫూర్తికి, జాతీయ అభిమానానికి ప్రతీకగా తిరంగయాత్రను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై పట్టణంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ముందుగా జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవం లో భాగంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. దేశ ఐక్యత సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుని పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయలక్ష్మిరమణారెడ్డి, వైభవ్ రెడ్డి, కుంచం శ్రీనివాస్, గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్, మనిషా, ఆంజనేయులు గౌడ్, అడేడ్ల శ్రీనివాస్, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, బర్ల కృష్ణ యాదవ్, రాజమల్లేష్, నితీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి అత్తెల్లి అనంతరెడ్డి, సత్యనారాయణ, మధుకర్ రెడ్డి, త్రినేత్ర, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్ బాబు, కృష్ణమోహన్ రామకృష్ణారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి అల్లాడ అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయాలే డాక్టర్లుగా చికిత్స ..



**- క్షతగాత్రుడుని స్వయంగా తరలించిన వినోద్ నాయక్**

**- మానవత్వం చాటుకున్న ధరావత్ వినోద్ నాయక్**

**కారేపల్లి, ఆగస్టు 12 (నినాదం న్యూస్):**

రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వ్యక్తిని స్వయంగా తన కారు మీద ఆసుపత్రికి చేర్చి మండల యువజన కాంగ్రెస్ నాయకుడు ధారావత్ వినోద్ నాయక్ మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. మాదారం గ్రామానికి చెందిన అజ్మీర రాహుల్ అనే యువకుడు తన ద్విచక్ర వాహనంపై కారేపల్లి వస్తుండగా రావోజీ తండా మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి మోరీని ఢీకొనడంతో, బైక్ పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. అప్పుడే అటుగా వెళుతున్న వినోద్ వెంటనే రాహుల్ ను తన ద్విచక్ర వాహనంపై కారేపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఇక్కడ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక, కేవలం ఇద్దరు ఆయాలు మాత్రమే రాహుల్ కు చికిత్స చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాయంత్రం సమయానికి కూడా వైద్యులు అందు బాటులో లేకపోవడంతో, కేవలం ఇద్దరు ఆయాలు మాత్రమే చికిత్స చేయడం గమనార్హం. సమయానికి వైద్యులు అందుబాటులో లేకపోవడం తో, ఆసుపత్రిలో ఒక నర్సు, ఆయాలు మాత్రమే ఉండడంతో ధారావత్ వినోద్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా సమయానికి స్పందించి గాయాల పాలైన యువకుడిని మానవత్వంతో ఆసుపత్రికి తరలి ంచిన ధారావత్ వినోద్‌కు మానవత్వం పరిమళించిన మంచి మనిషి అంటూ మండలంలోని గ్రామాల ప్రజలు ప్రశంసలు కురిపించారు.

# మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి

**- మల్లారెడ్డి యజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలి : యుఎస్ఎఫ్ఐ**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో మృతి చెందిన విద్యార్థి అరుణ్ కుమార్ యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అరుణ్ కుమార్ మృతిని యుఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థి అరుణ్ కుమార్ మృతి తీవ్ర విషాదకరం అని, మృతికి గల కారణాలను తెలుసుకోవాలని, కారకులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మల్లారెడ్డి విద్యాసంస్థలలో ఎన్ని మరణాలు జరుగుతున్నా గత ప్రభుత్వం అండతో వాటిపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం తీవ్ర విషాదకరం అన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మల్లారెడ్డి కళాశాలలపై వాస్తవాలను తెలుసుకొని ఉక్కుపాదం మోపాలని,




ఈ ఆత్మహత్యలపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి మల్లారెడ్డి యజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మల్లారెడ్డి యజమాన్యం అరుణ్ కుమార్ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని,లేనిపక్షంలో విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచి తగిన న్యాయం చేసేంతవరకు వారికి అండగా ఉంటూ వారి తరఫున పోరాటం సాగిస్తామని హెచ్చరించారు.

# ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నియమించాలి

**– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**

**మహేశ్వరం, ఆగస్టు 13 (నినాదం న్యూస్)**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఆటో కార్మికులందరూ కలిసి సూరం గుట్ట ఆటో డ్రైవర్స్ యూనియన్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తుక్కుగూడ సర్వీస్ రోడ్డులో ఏఐటియుసి యూనియన్ జెండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా బి సురేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు హాజరై మాట్లాడుతూ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆటో కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం 1988లో రోడ్డు రవాణా చట్టం తీసుకురావడం జరిగింది అప్పుడున్నటువంటి ప్రభుత్వం ట్రాన్స్ పోర్ట్ మరియు ఆటో డ్రైవర్లకు వెసులుబాటుగా ఉండే విధంగా చలాన్లు తక్కువలో ఉండేది బిజెపి లోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 2019 నూతన రోడ్ రవాణా చట్టాన్ని తీసుకు రావడం జరిగింది. ఈ యొక్క చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తే ఏ ఒక్క డ్రైవర్ కూడా రోడ్డు మీద నడిపే పరిస్థితి ఉండదు ఈ చట్టాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి అన్నారు. ఆటో డ్రైవర్లకు భవన నిర్మాణ కార్మికులకు ఏ విధంగా అయితే సంక్షేమ వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందో అదే విధంగా ఆటో డ్రైవర్లకు క్యాబ్ డ్రైవర్లకు వివిధ రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్ల అందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీలో మహిళలకు ప్రయాణం అమలు చేయడం జరిగింది. ఆటో డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లకు ఉపాధి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఇస్తామని చెప్పినటువంటి సంవత్సరానికి 12,000 వెంటనే ఇవ్వాలన్నారు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే కట్టాలన్నారు. 60 సంవత్సరాలు నిండినటువంటి ఆటో డ్రైవర్లకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు ఇల్లు లేనటువంటి డ్రైవర్ల అందరికీ ఇందిరమ్మ ఇండ్ల కింద మంజూరు చేయాలన్నారు. వచ్చిన నాయకులకు అందరికీ పూలదండలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, వనంపల్లి జైపాల్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాలలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ ది అగ్రస్థానం

**- సి.హెచ్ సీతారాం**



**మునగాల,ఆగస్టు 12 (నినాదం న్యూస్):**

దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలలో అలుపెరగని ఉద్యమాలు నిర్వహించి, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘంగా ఏ.ఐ.ఎస్. ఎఫ్‌ది అగ్రస్థానం అని ఏ.ఐ.ఎస్.ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి సి. హెచ్ సీతారాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఏ.ఐ.ఎస్.ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి.శివ జెండాని ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి. హెచ్ సీతారాం మాట్లాడుతూ....స్వాతంత్ర పోరాటానికి పూర్వమే భారతదేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాట కాంక్షతో 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలో బెనారస్ యూనివర్సిటీలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆవిర్భవించడం జరిగిందని,నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజా పోరాటాలకు సైతం ఏ.ఐ.ఎస్.ఎఫ్ వెన్నుదన్నుగా నిలిచిందన్నారు.అదేవిధంగా మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకత్వం వహించి రాష్ట్రవ్యాప్తం గా అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టి విజయం సాధించిందని, పాఠశాలల నుండి యూనివర్సిటీల వరకు నిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తూ.... దేశవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వం కలిగిన విద్యార్థి సంఘంగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ మండల నాయకులు ఎం. యశ్వంత్,ముస్తఫా,గోపి, బుచ్చిబాబు,శివ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు క్రమశిక్షణ మండలి దోహదం

**- టీవిఆర్ విద్యాసంస్థల ఎండి వంశీకృష్ణారెడ్డి**

**- అపురూపకాలని టీవిఆర్ మాడల్ హైస్కూల్లో విద్యార్థుల క్రమశిక్షణ మండలి ఏర్పాటు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

విద్యార్థి దశ నుండి విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుటకు విద్యార్థుల క్రమశిక్షణ మండలి (స్కూల్ క్యాబినెట్) ఎంతో దోహదపడుతుందని టీవిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టీవిఆర్ మోడల్ హైస్కూల్లో మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం (స్కూల్ క్యాబినెట్) విద్యార్థుల క్రమశిక్షణ మండలిని ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమానికి ఎల్ రత్నాకర్ రెడ్డి (ఎమ్ పి ఈ డి) ముఖ్యఅతిథిగా హాజరైనారు. ముఖ్యఅతిథి ఎల్ రత్నాకర్ రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల క్రమశిక్షణ మండలి ఏర్పాటులో భాగంగా స్కూల్ "హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ,డిప్యూటీ హెడ్ బై హెడ్, స్పోర్ట్స్ కెప్టెన్ బాయ్ అండ్ గర్ల్ ,సిసిఐ బాయ్ అండ్ గర్ల్ ,డిసిప్లిన్ కెప్టెన్స్‌లను ఏర్పాటు చేసి వారికి "బ్యాడ్జీలు" "శ్లాసెస్" ఇచ్చి సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హై స్కూల్ లెవెల్‌లో అలవర్చుకున్న విద్యా, విజ్ఞానం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు భవిష్యత్తులో తమ లక్ష్యాలు నెరవేర్చుకుని సమాజంలో గౌరవం పొందేలా ఉపకరిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి క్రమశిక్షణ మండల ద్వారా నేర్చుకున్న నాయకత్వ లక్షణాలు భవిష్యత్తులో నూతన జీవిత శైలికి కొత్త బాటలు వేస్తుందన్నారు. బాల్యంలో "శిక్షణ"వయసులో "క్రమశిక్షణ"వృద్ధాప్యంలో "రక్షణ" ఇది జీవిత గమనానికి ప్రాధాన్యం అని వివరించారు. అమేజింగ్ డైరెక్టర్ వంశీ రెడ్డి మాట్లాడుతూ చక్కటి క్రమశిక్షణతో విద్యార్థులు ఎదిగి పాఠశాల అధ్యాపక బృందం, తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశ ఖ్యాతిని ప్రపంచంలోని దశదిశలా పేరు ప్రఖ్యాతులు పొందేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నేడు బెల్లంపల్లి బంద్

**బెల్లంపల్లి ఆగస్టు 12 (నినాదం న్యూస్)**



బంగ్లాదేశ్‌లో హిందువులు, హిందువుల దేవాలయాలపై దాడులను నిరసిస్తు మంగళవారం హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ బంద్‌కు పిలుపు నిచ్చింది. పట్టణంలోని వ్యాపారవేత్తలు,చిరు వ్యాపారులు,హోటల్ యజమానులు, ఆటో డ్రైవర్లు,ఓనర్లు,విద్యా సంస్థలు,కుల సంఘాల నాయకులు ప్రతిఒక్కరు ఈ బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలపాలని వారు కోరారు. బంద్‌ను విజయవంతం చేసి హిందువుల ఐక్యతను దేశం నలుమూలల చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు.




## పార్కుల అభివృద్ధికి కృషి చేయండి

**- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి**

**అల్వాల్, ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

అల్వాల్ డివిజన్లలోనిలోతుకుంటలో గల పార్క్‌తో సహా డివిజన్లోని పార్కులను అన్నింటిని అభివృద్ధి చేయాలని డిసి శ్రీనివాస్ రెడ్డితో చర్చించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అందుకుగాను ఆయన అభివృద్ధి చేసేందుకు తను వంతు కృషి అన్నారని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ నాయకులు మల్లేష్ గౌడ్ . గిరి హనుమంతు ,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పైపులైను మంజూరు చేయాలి



**అల్వాల్, ఆగస్టు 12(నినాదం న్యూస్)**

అల్వాల్ డివిజన్లోని లక్ష్మీ నగర్ కాలనీలో క్రొత్త డ్రైనేజ్ లైన్ మంజూరి కొరకు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరా మురుగు నీటి పారుదల మండలి జల మండలి అధికారి అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం కాలనీవాసులు సోమవారం అందజేశారు. ముఖ్యంగా డ్రైనేజ్ లైన్ మంజూరి చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బి నాగేశ్వర్ రావు, కమిటి సభ్యులు సుధాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, నారాయణ, మధుకర్‌తో కలసి వినతి పత్రం అందజేశారు. ఎందుకు సాహస నటించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, జలమండలి అధికారి అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు కాలనీవాసులు తెలిపారు.

## రాఘవాచార్యులుకు వైభవ సామ్రాట్ బిరుదు అభినందనీయం

**- కార్పొరేటర్ రావుల శేషగిరి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ ఎన్ఎల్ బి నగర్ కు చెందిన పురోహితులు రాఘవాచార్యులను ఆగమ జ్యోతిష్య మండలి వారు పురోహిత వైభవ సామ్రాట్ అనే బిరుదుతో సత్కరించడం అభినందనీయమని బిజెపి నేత గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తెలిపారు. సోమవారం న్యూ లాల్ బహదుర్ నగర్ కాలనీలో బిజెపి నాయకులు 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, స్థానికుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యూ లాల్ బహదూర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ గుప్తా, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**హుస్నాబాద్/భీమదేవరపల్లి ఆగస్టు 12 (నినాదం న్యూస్)**



ఎస్సీ వర్గీరణ సాధించి హైదరాబాద్‌కు వస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్వాగతం పలకడానికి హుస్నాబాద్ నియోజకవర్గం తరపున తరలి వెళ్లాలని సోమవారంరోజు నియోజక వర్గ కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి మాదిగ,మాదిగ ఉపకులాల సంఘాల నాయకులు మహిళా సోదరులు ప్రజాప్రతినిధులు హైదరాబాద్ బషీర్బాగ్ బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాం చేసి సాధించిన వేల మాదిగల తరలి రండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బత్తుల చంద్రమౌళిని ఇన్చార్జిగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో19వ వార్డు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్ బొజ్జ హరీష్ మాజీ కౌన్సిలర్ గాదపాక రవీందర్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి కాదాస్ థామస్ గడప కొమురయ్య బోనగిరి రవి బత్తుల రవి బత్తుల శంకర్ బాబు ఎమ్ ఎఫ్ నాయకులు ముక్కెర సంపత్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అశోక్ సంచల గణేష్ గడపే సత్యం గడిపే బాలు గడప సింగరి గూటం రాజు కొమ్ముల సంపత్ గడిపే హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ ఆలయంలో కమిషనర్ ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని వరంగల్ పోలీసులు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. శ్రావణ మాసం సంద ర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఘన స్వాగతం పలికగా ఆలయంలో కోడెను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వీరభద్రస్వామి దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు.

## యువతను చిత్తు చేస్తున్న మత్తు పదార్థాలు

**మంథని ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

నేటి కాలంలో యువతను మత్తు అనే మహమ్మారి చిత్తు చేస్తుందని ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. సోమవారం మంథని బాలికల జూనియర్ కళాశాలలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజా అనే మత్తు పదార్థాల వినియోగం విద్యారి జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. ప్రతీ కళాశాలలో డ్రగ్స్ నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా మత్తు పదార్థాల వాడకం గురించి తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కొండమిది ఝాన్సీ, జగన్నాథుల తిరుపతి, రావుల తిరుమల్, ఎల్ ఆర్ కే రెడ్డి, హనుమండ్ల నగేష్, మ్యకల శ్రీదేవి, బొల్లవరం శ్రీధర్ రావు, కొమురయ్య, మానస, బోధనేతర సిబ్బంది రాజన్న, బియబానీ, అనసూర్య,, ప్రభాకర్ పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బంది పెడుతున్న బ్యాంకు

**- ఏ బ్యాంకులో లేని నిబంధనల పేరుతో**

**రైతులను ఇబ్బంది పెడుతున్న బంట్వారం యూనియన్ బ్యాంక్**

**- బాధిత రైతు ప్రభాకర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 నినాదం న్యూస్:**



కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సిబ్బంది ఖాతా దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలో స్థానికంగా ఉన్న యూనియన్ బ్యాంకు మాత్రం బ్యాంకు ఖాతా బుక్‌లో పేరు ఇంటి పేరు ఎదేనా పొరపాటుగా తప్పు ఉంటే మార్పు చేసేందుకు తప్పని సరిగా అడ్వకేట్ నుంచి నోటరీ (అఫిడవిట్) కవల్సిందేనని ఖాతా దారులను తీవ్ర ఇబ్బందులకు గురు చేస్తున్నట్లు బాధిత ఖాతా దారుడు హరిజన్ ప్రభాకర్ మీడియా ప్రతినిధులతో తను ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసిన విషయం అందరికి తెల్సిన విషయమే ...బ్యాంకు రుణ మాఫీ కాని రైతులు తమ ఖాతాలో పేర్లు తప్పు ఉన్నాయని అందుకే రుణ మాఫీ రావడం లేదని సమీప బ్యాంకు ఆశ్రయిండంతో గతంలో బ్యాంకు సిబ్బంది చేసిన పొరపాట్ల వల్లె ఇలా జరిగినప్పటికి పేరు చేంజ్ చేయాలంటే అడ్వకేట్ నుంచి నోటరీ (అఫిడవిట్) కవల్సిందేనని బ్యాంకు సిబ్బంది ఖాతా దారులను ఇబ్బంది పేడుతున్నట్లు పేర్కొన్నారు. ఖాతాకు మొబైల్ నెంబర్ మరియు పాన్ కార్డు అనుసంధానం చేయలంటన్నా బ్యాకు చుట్టు -నెలల తరబడి తిరగల్సిందే. అందుబాటులో ఉన్న సహకార బ్యాంకు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నాగసమందర్ స్టేట్ బ్యాంకు లకు ఎలాంటి నిబంధన లేనప్పుడు యూనియన్ బ్యాంకు మాత్రమే ఎక్కడ లేని నిబంధనలు పెడుతూ ఖాతా దారులను తీవ్ర ఇబ్బందులు పేడుతున్నట్లు ఖాతా దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైె సంబధి శాఖ యాజమాన్యం ఖాతా దారులు ఎదుర్కొంటు ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం

**- శ్రీరంగ కిరణ్ కుమార్**

**- ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ వేడుకలు**

**సత్తుపల్లి, ఆగస్టు 12 (నినాదం న్యూస్)**

విద్యార్థుల సమస్యలపై అఖిల భారత విద్యార్థి సంఘం రాజీలేని పోరాటం చేస్తుందని ఆ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు శ్రీరంగ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని, మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 12 నుండి ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు విద్యాసంస్థల వద్ద ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాలను ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ జిల్లా నాయకులు రాము, నరస సాయి, గోపి, పల్లవి, మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

